

క్రైస్తవ మాసపత్రిక
కృపావాక్యము
www.preachers training school
డిశంబరు
2024
SONY

Editor:

**Dr. K.G. Kumar,** Founder, President & Director, Preachers Training Schools

---

ఈ సంచికలో . . .


1. నిర్లక్ష్యము Omission of Sin - కె.జి. కుమార్

2. ఆనందించుడి మరల చెప్పుదును ఆనందించుడి - డి. శ్రీధరరావు

3. తలంపులు (THOUGHTS) - పి. చంద్రశేఖర్

4. ఓ జీవన నేస్తమా జాగ్రత్త ! - 134 - కె. సంధ్యారాణి

5. మనము ఏసునందు రక్షణ ఎలాగు పొందగలము? - కె.జి. కుమార్


---


## OWNERSHIP INFORMATION:

| | | |
|---|---|---|
| Publisher | : | Dr. K.G. Kumar |
| Printer | : | Mr. G. Venkateswarao |
| Owner | : | Dr. K.G. Kumar |
| Printing Press | : | Near Pindala Tank<br>Jawahar Street<br>Kakinada-533003 |
| Place of Publication | : | Turangi, Kakinada-533 016<br>D.No.7-113, Ravindranagar,<br>Turangi, Kakinada-533 016,<br>E.G.Dist., A.P., |
| Periodicity of Publication & Language | : | Monthly, Telugu & English |
| Nationality | : | Indian |

---

సింగిల్ కాపీ : 20/- సంవత్సరపు చందా : 200/- జీవితకాలపు చందా : 1500/-

మీచందాను ఈ దిగువ బ్యాంకు అకౌంట్కైనను పంపవచ్చును

**ది సౌత్ ఇండియన్ బ్యాంక్, కాకినాడ**

RTGS Code: SIBL0000126 , అకౌంట్ నెం. 0126053000006977

ఫోన్ పే నెం. 9441754711



కృపావాక్యము మాసపత్రిక కావలసినవారు చందా పంపవలసిన చిరునామా

ఎడిటర్, కృపావాక్యము cell: 9849031095, 9441754711

రవీంద్రనగర్, తూరంగి

కాకినాడ-533016, తూ.గో.జిల్లా, ఆం.ప్ర., ఫోన్: 2342125

Email: kedarisetti_2000@yahoo.com

Website: www.preacherstrainingschool.in

క్రీస్తుప్రేమామృతము
CHURCH OF CHRIST
Pleading for the Unity of Brotherhood

క్రీస్తుసంఘము. మత్త. 16:18, ఎఫె. 1:22,23, కొల. 1:18,24, రోమా 16:16

సంపుటి 27 డిశంబరు 2024 సంచిక 12

# నిర్లక్ష్యము : Omission of Sin

Neglect (నెగ్లెట్) అను ఇంగ్లీషు పదము నిర్లక్ష్యముగా తెలుగులో తర్జుమా చేయబడినది. దీని భావము అమర్యాద, అనాదరణ, అవమానము అని పలు విధములుగా తెలుగు నిఘంటువులలో చెప్పబడెను. Neglect లేక నిర్లక్ష్యము గ్రీకు భాషలో "Ameleo" అనగా to be careless (లెక్కలేనితనము లేక అశ్రద్ధ) not to care (తగినంత శ్రద్ధలేకపోవుట) మత్త. 22:5. నిర్లక్ష్యము అను పదము క్రొత్త నిబంధనలో 5 పర్యాయములు చూడగలము.

1) రాజుయొక్క పిలుపును, అధికారమును, సార్వభౌమత్వమును నిర్లక్ష్యపరచుట. మత్త.22:5
2) ఒకనివద్దనున్న తలాంతును నిర్లక్ష్యము చేయబడినచో అది దేవుని రాజ్యవ్యాప్తికి ఆటంకమగును. 1 తిమో. 4:14
3) రక్షణ విషయములో విన్నవాటిని నిర్లక్ష్యము చేయువారు పాపములోనే మరణింతురు హెబ్రీ. 2:3
4) దేవునికి, దేవుని ప్రజలకు మధ్య జరిగిన నిబంధనను నిర్లక్ష్యము చేయుట పాపము. హెబ్రీ. 8:9
5) ఒక సువార్తికుడు తన ప్రజలను సత్యమునందు స్థిరపరచుటకు ఎల్లప్పుడు సిద్ధముగా నుండవలెను. అయితే నిర్లక్ష్యము చేయుట పాపము. 2 పేతు. 1:12

నిర్లక్ష్యమను ఈ మాటను ప్రతివారు తమ జీవితములో చేస్తూనే వుంటారు అందువలన ఇది అతి సాధారణమైన క్రియ. ఇది లేని క్రైస్తవ స్త్రీ, పురుషులెవ్వరును ప్రపంచములో నుండరేమో! నిర్లక్ష్యమనునది మానవులలో కనబడని కేన్సర్‌లాంటిది. అయితే ఇట్టి నిర్లక్ష్యమును మానవులు కలిగియుండుట మహాదేవుని దృష్టిలో ఏమైయున్నదని క్రైస్తవులు అనుకుంటారు? అసలు నిర్లక్ష్యము ఒకనిలో ఉన్నట్లుగాని అది దేవుని దృష్టిలో పాపమని ఎవరైనా క్రైస్తవులు ఊహించగలరా? అయితే నిర్లక్ష్యమనునది పాపమని దానిని, కలిగినవారు పాపులని పాపులకు విధించు శిక్షయే వీరికిని విధించబడునని తెలుయునా?

మొదటిగా కయీను ఎలాంటి పాపము తనలో ఉండుటవలన తన తమ్ముడైన హేబేలును చంపెనో ఆలోచింతుము. “మనము కయీనువంటివారమై ఉండరాదు” 1 యోహా. 3:12. వారు కయీను నడచిన మార్గమున నడిచిరి. యూదా 11. ఇది ఏ మార్గము నిర్లక్ష్య మార్గమే కదా. వాడు మొదట నుండి దుష్టుడే కనుక తన దుష్టత్వము వలన నిర్లక్ష్యము దీనివలన అసూయ, అసూయ వలన హత్య చేయడము జరిగినది.

మొదటిగా ఒక వ్యక్తి సత్‌క్రియ చేయు మనసును కలిగినవాడు కావలెను గాని అలా కానియెడల వాని వాకిట పాపము ఉండుటవలన వాడు దుష్క్రియలను చేయుటకు చెడిన మనసు కలిగినవాడగును. అయితే హేబేలు కయీను ఇచ్చిన అర్పణల విషయము దేవుడు ఎందుకు లక్ష్యపెట్టుటలో తేడా చూపించియున్నాడు. హృదయమును, హృదయ రహస్యములను ఎరుగువాడైన మహాదేవుడు కయీను ఇచ్చిన తన పొలములోని పంటవలనే దేవుడు కయీనును లక్ష్యపెట్టలేదుగాని, కయీను తన హృదయమందు తన సృష్టికర్తయైన యెహోవా దేవునిపట్ల నిర్లక్ష్య విధానము నచ్చునివాడై కయీను అర్పణను లక్ష్యపెట్టలేదు. కాబట్టి దేవునికి ఇచ్చువారు నిర్లక్ష్యమును వీడి శ్రేష్ఠమైనవి, సిద్ధపడిన మనస్సుతో ఇచ్చుట అవసరము. లేనియెడల ఆ దేవునికి ప్రీతికరము కాదు అందువలన తీర్పు దినమున మనము తృణీకరించబడుదుము.

రెండవ విషయమేమనగా మోషేను గూర్చి తెలియనివారు ఉండరు. ఆయన దేవుని ప్రవక్త, దేవునిచే పిలువబడి పంపబడినవాడు, దేవుని సన్నిధిలో ఉండి దేవుని స్వరమును విన్నవాడు. ఇట్టి మోషే అహరోనులను దేవునిగా నియమింపబడి ఐగుప్తునకు వెళ్ళుచున్నవాడైన సమయములో మార్గమధ్యంలో సత్రములో యెహోవా

అతనిని యెదుర్కొని అతనిని చంపచూడగా! ఇంత గొప్ప కార్యభారమును మోషేపై మోపి తనని ఐగుప్తునుండి, ఫరోనుండి తన ప్రజలను విడిపించుకొనురమ్మని చెప్పినవాడే ఎందుకు చంపజూచుచున్నాడు? దానికిగల కారణము ఏమనగా "సున్నతి పొందని మగవాడు, అనగా ఎవని గోప్యాంగ చర్మమున సున్నతి చేయబడదో అట్టివాడు తన జనులలోనుండి కొట్టివేయబడును. వాడు నా నిబంధనను మీరియున్నాడని అబ్రాహాముతో చెప్పెను'' (ఆది. 17:14). కాబట్టి విషయమును మనము గ్రహించగలము. మొదటిగా ఒకడు దేవునియందు నిలువబడవలెనన్న దేవుని ఆజ్ఞలను నిర్లక్ష్యము చేయక దానిని గైకొనువాడు కావలెను. 1 సము. 15:22. అది మోషేగాని, దేవదూతలుగాని చివరికి నేను, నువ్వుగాని ఎన్నడు ఆయన ఆజ్ఞల యెడల, కట్టడలయెడల నిర్లక్ష్యము చేయుదుమో ఆనాడే పాపము చేయుటద్వారా ఆత్మీయ మరణమును పొందినాము. హవ్వ ఆదాముల విషయములో వారి నిర్లక్ష్య ధోరణికి వారు ఆయన సన్నిధినుండి పంపబడి ఆత్మీయముగా మరణించిరి.

అయితే ఇచ్చట మోషే తన కుమారుల విషయములో 8వ దినమున చేయవలసిన సున్నతి కార్యక్రమమును చేయక దేవుని పనిలోను, దేవునితోను సాగిపోవుట దేవునికి అంతగా నచ్చలేదు (నిర్గ 4:22-26). కాబట్టి మోషేయొక్క నిర్లక్ష్యమును దేవుడు సహించక మోషేను చంపచూడగా సిప్పోరా ఆ కార్యక్రమమును చేసి దేవునిని శాంతపర్చెను. నేడును అనేక సంస్థ నాయకులు సత్యము విషయములోను భక్తి విషయములోను చేయు సాధారణ పాపము నిర్లక్ష్యమే. ఆనాడు మోషేయు చేసెను. ఎంతమంది నేటి నాయకులు దేవుని ఆజ్ఞలను సక్రమముగా గైకొనుచున్నారు? ఆజ్ఞల ప్రకారము నడుచుచున్నారు? వారంతా దేవుని సేవ చేయుచున్నామని చెప్పుదురు. అయితే వారంతా దేవునియందు గురి గలిగి లక్ష్యముంచి నిర్లక్ష్యభావము లేకుండా చేయుచున్నారా?

3వ విషయము ఏమనగా ఇశ్రాయేలు ప్రజలు దేవునికిచ్చుటలో నిర్లక్ష్యము చూపినారని దేవుడు వారితో మలాకీ 3:7-10లో వచనముల వరకు వారిని ప్రశ్నించుచునే ఉన్నారు. వారు వారి పితరులనాటనుండి దేవుని ఆజ్ఞలను, కట్టడలను గైకొనక వాటిని నిర్లక్ష్యపరచిరి. వారు దేవునియొద్ద దొంగిలితిరని దేవుడు చెప్పగా ఏ విషయములోను అని ప్రశ్నించిరి? 10వ భాగము ప్రతిష్ఠార్పణలు ఇయ్యక

దొంగిలితిరని దేవుడు వారిని హెచ్చరించెను. నేను తండ్రినైతే నాకు రావలసిన ఘనత ఏమాయెను? నేను యజమానుడనైతే నాకు భయపడువాడెక్కడ? ఏమి చేసి నీ నామమును నిర్లక్ష్యపెట్టితిమని మీరందురు. అయితే నా బలిపీఠముమీద అపవిత్రమైన భోజనమును మీరు తెచ్చి నన్ను నిర్లక్ష్యపరచిరి. గ్రుడ్డిదానిని, కుంటిదానిని, రోగముగలదానిని నా బలిపీఠముమీద అర్పించుట దోషము కాదా? వాటినే మీ అధికారులకు ఇచ్చియుండిన యెడల అతడు మీపై దయచూపునా? ఆలాగున ఇశ్రాయేలీయులయొక్క నిర్లక్ష్యతను మలాకి 1వ అధ్యాయము 6 వచనమునుండి 10 వచనమువరకు ఇశ్రాయేలీయుల నిర్లక్ష్యతను ప్రశ్నించియున్నాడు.

దేవుడు పరిశుద్ధుడు సమస్త సమయములలోను పూజ్యనీయుడు, స్తుతిపాత్రుడైనచో ఏ సమయములోను, ఏ విషయములోను మానవుడు నిర్లక్ష్యము చూపగలడు? మానవ హృదయములు ఆయన కృపతోను, ఆత్మతోను నింపబడినప్పుడు ఆయన అన్ని సమయములలోను పూజ్యనీయుడుగా నుండునుగాని అందుకే మానవుడు తన సన్నిధికి వచ్చినప్పుడు ఊరకనే రాక కృతజ్ఞతతో రావలెనని దానికి సూచనగా మనకు కలిగిన దానిలో శ్రేష్ఠమైనదానిని హేబేలువలె విశ్వాసముతో దేవునికి ఇచ్చినప్పుడు ఆయన మనయందు ఆనందించడా?

4వ విషయము ఏమనగా హెబ్రీ. 10:25 క్రైస్తవుల నిర్లక్ష్యత విషయములో ఏ విధముగా నున్నారు? ఇచ్చట గ్రంధకర్త చెప్పు మాటలు ఏమనగా కొందరు మానుకొనుచున్నట్లుగా సమాజముగా కూడుట మానక ఆ దినము సమీపించుట చూచినకొలది మరియెక్కువగా అలాగు చేయుచు ఒకరినొకరు పురికొల్పుకొందుము.

క్రైస్తవులు ఆరాధన విషయములో ఎంత నిర్లక్ష్యము చూపుచున్నారో మనమందరమును యెరిగిన విషయమే. రావడములోను నిర్లక్ష్యము, సిద్ధపాటులో నిర్లక్ష్యము, చందా ఇచ్చుటలో నిర్లక్ష్యము, ఒక వారము వస్తారు తర్వాత వారము వస్తారో తెలియదు. ఆరాధన 10 గంటలకు ప్రారంభమైనప్పుడు మనమెన్ని గంటలకు ఆరాధనకు వెళ్ళుచున్నాము. మనకు నచ్చినట్లు నచ్చిన సమయములో పోవుచున్నాము ఎందుకనిన దేవునియెడల భయము, భక్తి లేక శరీరమునే అధికముగా పోషించుచు దేవుని నిర్లక్ష్యము చేయుచున్నాముగదా? దేవుని చూడలేని విశ్వాస అంధత్వము గలవారమై ఆయన యెడల నిర్లక్ష్యము చూపుచున్నాము. మనుష్యులకు

భయపడనివారము కనబడని దేవునికి ఎలాగు భయపడగలము? బాప్తిస్మము పొందిననాటనుండి ఆరాధనకు వెళ్ళుచున్నాము గదా. ఈ ఒక్కరోజు వెళ్ళకపోతే ఏమిటి? ఇదే నిర్లక్ష్యము. పెళ్ళినాటనుండి భర్తకు భోజనము తయారుచేసే భార్యలు ఒక్కరోజు భోజనమును తయారుచేయుట మానగలరా? లేదు గాని సర్వాంతుడైన తండ్రి తనకుతానే అమరత్వము గలవాడై నీ, నా పాపములను పరిహరించుచు, క్షమించుచున్నవానిని నిర్లక్ష్యముగా ఎంచరాదు. ఇక ఏమివ్వగలము? వాక్యమును దేవుని అక్షయబీజము నుండి పుట్టినవారమా? అలాగు చేయుటకు దేవునిపట్ల నిర్లక్ష్యము వహించువారు సాతాను బీజమునుండి పుట్టినవారే కనుక వారు దేవునిపట్ల హేయమైన క్రియలు చేయుదురు. నిర్లక్ష్యము అను ప్రవృత్తి పాపము.

***

## "ఆనందించుడి మరల చెప్పుదును ఆనందించుడి"

డి. శ్రీధరరావు, M.A.,
PT School 9154927278

**మూలవచనము:** ఫిలి. 4:4

ప్రభువునందు ప్రియమైన కృపావాక్యము పాఠకులకు దేవుని మహాకృపనుబట్టి యేసుక్రీస్తు నామము పేరట వందనములు. ప్రభువుయొక్క మహాకృపనుబట్టి అందరు బాగున్నారని తలంచుచున్నాము.

ముఖ్యముగా మన వాక్యభాగమును గమనించినప్పుడు ఫిలిప్పీ పత్రిక రోమా చెరశాల ఉన్నప్పుడు అపొస్తలుడైన పౌలు వ్రాసెను. ఫిలిప్పీ పట్టణములో ఉన్న క్రైస్తవులను ప్రోత్సహిస్తూ వ్రాసిన గొప్ప ఆనందదాయకమైన మాట ఎందుకనగా నేటి కాలములో ప్రజలు లోకములో ఉన్నవాటినిబట్టి ఆనందించువారు అనేకులు కలరు. అయితే ప్రభువునుబట్టి ఆనందించువారు కొద్దిమంది మాత్రమే. యేసుక్రీస్తు ద్వారా మనకు కలిగిన గొప్ప ఆధిక్యతలు, లాభములు, ప్రయోజనములు అనేకము ఉన్నవి అందునుబట్టి ఆనందించుట ఎంతో అవసరమై యున్నది. వేటినిబట్టి?

1) **యేసుక్రీస్తు జన్మించినందుకు "ఆనందించుడి":** (లూకా 2:10) క్రీస్తు జన్మించకపోతే మనకు రక్షకుడు లేడు, పాపములు క్షమించువారు లేరు కనుక క్రీస్తు జన్మించినందువలన మనకు పాపముల నుండి విడిపించే ఒక గొప్ప వ్యక్తి మన

కొరకు జన్మించారు (యోహా. 1:29). అందుకొరకు మనము ఆనందించుట మంచిది.

2) <u>నిబంధన నెరవేర్చినందుకు "ఆనందించుడి":</u> పాతనిబంధన ఉండగా అన్యులు దేవునిని సమీపించుట, దేవునికి ప్రార్థించుట, దేవునిని పొందుకొనుట కుదరని పని కనుక మన అందరి పాపముల నిమిత్తము క్రీస్తు చనిపోయి ఆయన నిబంధన ఎత్తివేసెను (కొల. 2:13-15, ఎఫె. 2:1, 11-17). సంధి చేయుచు మన ఉభయులను ఏకము చేసెను. ఇకమీదట గొఱ్ఱెల యొక్కయు, మేకల యొక్కయు రక్తముతో పని లేకుండా క్రీస్తే నిబంధన నెరవేర్చెను (హెబ్రీ 10:3-9, 9:13-14).

3) <u>పాపవిమోచన, క్షమాపణ అనుగ్రహించినందుకు "ఆనందించుడి":</u> ఆకాశము క్రింద మనుష్యులలో ఇయ్యబడిన మరి ఏ నామమున మనకు రక్షణ కలుగదు. యేసుక్రీస్తు నామమునే మనము రక్షణ పొందవలెను (అపొ.కా. 4:12). పాపక్షమాపణ క్రీస్తు ద్వారానే దొరుకుచున్నది (అపొ.కా. 2:38). తండ్రియొద్దకు మనలను చేర్చువాడు క్రీస్తుప్రభువే యున్నాడు (యోహా. 14:6).

4) <u>సంఘము స్థాపించినందుకు "ఆనందించుడి":</u> (మత్త. 16:18) సంఘమును గూర్చిన ప్రవచనము (యెష. 2:2, మీకా 4:1-2, దాని. 2:42-44). పేతురుతో ప్రభువు వాగ్దానము చేయుట పెంతుకోస్తు దినమున క్రీస్తు సంఘము 3000మందితో ప్రారంభించబడుట (అపొ. 2:1-38,42,47) సంఘము ప్రభువు స్థాపించియుండకపోతే మనము ఇంకను ప్రభువును సమీపించనివారిగాను ఆయన ఆరాధించే అర్హత లేనివారుగా ఉందుము.

5) <u>బాప్తిస్మమును ఆజ్ఞాపించినందుకు "ఆనందించుడి":</u> (మార్కు 16:16, మత్త. 28:19) యూదులకు సున్నతి సంస్కారము ఆచారముగా (ఆది. 17:10,11) ఇవ్వబడెను. అయితే సమస్త జనులకు క్రీస్తును ధరించుకొనుటకు బాప్తిస్మము ఆత్మసంబంధము అయిన సున్నతిగా ఇయ్యబడెను. కావున బాప్తిస్మము పొందుటవలన పాపక్షమాపణ కలుగుచున్నది (అపొ.కా. 2:38). అటు తరువాత క్రీస్తులో అంటుకట్టబడుచున్నాడు (యోహా. 15:1-4).

6) <u>సువార్తను మనకు అనుగ్రహించినందుకు "ఆనందించుడి":</u> (మార్కు 13:10) బీదలకు సువార్త ప్రకటింపబడుచున్నది (లూకా 4:18, 7:22). పండుగలు,

బలులు, అర్పణలు, నైవేద్యములతో పని లేకుండా సమస్త మానవులు సువార్త వాక్యమును విని విశ్వసించులాగున ఈ సువార్తను మనకు దేవుడు అనుగ్రహించెను (అపో.కా. 15:7). అందునుబట్టి ఆనందించుడి.

7) <u>పరలోకమార్గము తెరువబడినందుకు "ఆనందించుడి":</u> పరలోకానికి మార్గము యేసుక్రీస్తే (యోహా. 14:6) ఆయన ద్వారా తప్ప మరి వేరొక మార్గమున పరలోకమునకు చేరలేము. కావున ధైర్యమును విడిచిపెట్టకుడి దానికి ప్రతిఫలముగా గొప్పబహుమానము కలుగును (హెబ్రీ 10:35-36, హెబ్రీ 4:6). తండ్రియొద్దకు మనము చేరుటకు క్రీస్తు మార్గముగా ఉన్నాడు. పాతనిబంధన, దేవాలయపు తెర తొలగిపోయెను. క్రీస్తు శ్రేష్టమైన మార్గమును ఏర్పాటుచేసెను.

8) <u>నిత్యజీవము అనుగ్రహించబడును అందుకొరకు "ఆనందించుడి":</u> (1 యోహా. 5:11) తండ్రితో కూర్చునబోవుచున్నందుకు "ఆనందించుడి" (1 కొరి. 15:24) మన చింతలు బాధలు తొలగించినందుకు "ఆనందించుడి" (1 పేతు. 5:7). మన ఉభయులను ఏకము చేసినందుకు ఆనందించుడి (ఎఫె. 2:14-15). ప్రభువునందు ప్రియసహోదరుడా నీవు వేటినిబట్టి ఆనందించుచున్నావు ధనమా, బలమా, జ్ఞానమా, విద్యా, ఆస్తిపాస్తులా, పేరు ప్రఖ్యాతలా, మద్యమా వీటినిబట్టి ఆనందించవద్దు. ఇవి నిన్ను, నన్ను నరకములో పడవేయును.

ఇహలోక సంబంధమైన మనుష్యులు చాలామంది పండుగలుబట్టి ఆనందించుచున్నారు. క్రిష్టమస్, ఈస్టర్, గుడ్‌ఫ్రైడే, బస్మబుధవారము, శ్రమదినముల పేర్లు చెప్పి వారు అనేక విధములుగా ఆనందించుచున్నారు. ఇట్టి ఆనందము దేవునికి అయిష్టమైనది. కావున ప్రభువునుబట్టి ఆనందించుట ఎంతో సంతోషించవలసిన విషయము అట్టి భాగ్యము అందరు కలిగివుండాలని దేవుడు ఆశించుచున్నాడు.

ప్రియ స్నేహితుడా నీవు ప్రభువును కలిగియున్నావా లేకపోతే నీవు వాక్యము విని, విశ్వాసముంచి, మారుమనస్సు పొంది, యేసుక్రీస్తు దేవుని కుమారుడని ఒప్పుకొని బాప్తిస్మము పొందుము అప్పుడు నీవును ప్రభువును కలిగినవాడవై సంఘములో చేర్చబడుదువు అప్పుడు నిజముగా నీలో క్రీస్తు జన్మించినవాడవుగా ఉందువు. ఆలస్యము చేయవద్దు సమయము వృధా చేసుకొనవద్దు తరుణమును ఉపయోగించుకో. అందరికి వందనములు.

పి. చంద్రశేఖర్, M.A., B.D.
PT School 9666526240

ప్రభువునందు ప్రియులైన కృపావాక్యము పాఠకులందరికి యేసుక్రీస్తు దివ్యనామమున వందనములు. తలంపులు అనగా ఆలోచన అని అర్థము. ఆలోచనలు ఉన్నతమైనవైతే ఆచరణలు మహోన్నతమగును. మనం వినుదానినిబట్టి, చూచుదానిని, చదువుదానినిబట్టి మన తలంపులు ఏర్పడును, లేక నడిపించును. “నా తలంపులు మీ తలంపులువంటివి కావు; మీ త్రోవలు నా త్రోవలవంటివి కావు; ఇదే యెహోవా వాక్కు. ఆకాశములు భూమికిపైన ఎంత యెత్తుగా ఉన్నవో మీ మార్గములకంటె నా మార్గములు, మీ తలంపులకంటె నా తలంపులు అంత ఎత్తుగా ఉన్నవి” (యెషయా 55:8-9).

1. **దావీదును గూర్చి సమూయేలు తలంపు (ఆలోచన)**:- దేవుడు సౌలును విసర్జించిన పిమ్మట, దావీదును సౌలు తరువాత రాజుగా అభిషేకించుటకు సమూయేలు బెత్లేహేమునకు వచ్చెను. యెష్షయి కుమారుడైన ఏలీయాబును చూచినప్పుడు నిజముగా యెహోవా అభిషేకించువాడు తన యెదుట నిలిచియున్నాడని సమూయేలు (తలంచెను) అనుకొనెను. అయితే యెహోవా సమూయేలుతో ఈలాగు సెలవిచ్చెను-అతని రూపమును అతని యెత్తును లక్ష్యపెట్టకుము; మనుష్యులు లక్ష్యపెట్టువాటిని యెహోవా లక్ష్యపెట్టడు; నేను అతని త్రోసివేసియున్నాను. మనుష్యులు పై రూపమును లక్ష్యపెట్టుదురు గాని, యెహోవా హృదయమును లక్ష్యపెట్టును. యెష్షయి అబీనాదాబును పిలిచి సమూయేలు ఎదుటికి అతని రప్పించగా అతడు-యెహోవా ఇతనిని కోరుకొనలేదనెను. యెష్షయి తన ఏడుగురు కుమారులను సమూయేలు ఎదుటికి పిలువగా సమూయేలు-యెహోవా వీరిని కోరుకొనలేదని చెప్పి, నీ కుమారులందరు ఇక్కడ నున్నారా? అని యెష్షయిని అడుగగా ఇంకను కడసారి వాడున్నాడు. అయితే వాడు గొఱ్ఱెలను కాయుచున్నాడని చెప్పెను. అందుకు సమూయేలు-నీవు వానిని పిలువనంపించుము. అతడిక్కడికి వచ్చువరకు మనము కూర్చుందమని యెష్షయితో చెప్పగా అతడు వాని పిలువనంపించి లోపలికి తోడుకొని వచ్చెను. అతడు ఎఱ్ఱనివాడును, చక్కని నేత్రములు గలవాడును, చూచుటకు

సుందరమైనవాడై యుండెను. అతడు రాగానే- నేను కోరుకున్నవాడు ఇతడే నీవు లేచి వానిని అభిషేకించుమని యెహోవా సెలవియ్యగా సమూయేలు తైలపు కొమ్మును తీసి వాని సహోదరులు యెదుట వానికి అభిషేకము చేసెను. నాటినుండి యెహోవా ఆత్మ దావీదుమీదికి బలముగా వచ్చెను. తరువాత సమూయేలు లేచి రామాకు వెళ్ళిపోయెను (1 సమూ. 16:1-13). మనము ఇచ్చట గమనించినచో "ఏలియాబు" మరియు "అబీనాదాబు"మీద, షమ్మానుమీద సమూయేలు దృష్టిని మళ్లించాడు. దేవుని తలంపులకు మన తలంపులకు చాలా దూరమని గ్రహించాలి. కాని దేవుడు దావీదును కోరుకొనెను. ఎప్పుడు దేవుని తలంపులవైపే మన దృష్టి సారించి ఆయన తలంపులకు మనము అప్పగించుకున్నవారమైతే పరలోక ఆశీర్వాదాలకు అర్హులు అవుతాము.

2. **నయమాను తలంపు:-** సిరియా దేశపు సైన్యాధిపతియైన నయమాను నొకడుండెను. అతడు తన యజమానుని దృష్టికి ఘనుడై దయపొందినవాడాయెను. అతడు మహాపరాక్రమశాలియై యుండెను గాని అతడు కుష్ఠరోగి (2 రాజు. 5:1-2). ఇశ్రాయేలు దేశము నుండి ఒక చిన్నదాని చెరగొని తేగా, అది నయమాను భార్యకు పరిచారము చేయుచుండెను. ఆ చిన్నది నయమాను భార్యతో షోమ్రోనులోనున్న ప్రవక్త దగ్గరకు నయమాను వెళ్ళినచో అతని కుష్ఠరోగమును ఎలీషా ప్రవక్త బాగుచేయునని చెప్పెను. ఇశ్రాయేలు దేశపు చిన్నది చెప్పిన మాటలను సిరియా దేశపు రాజునకు నయమాను తెలియజేసెను. ప్రియమైన పాఠకులారా గమనించండి. ఇశ్రాయేలు దేశపు చిన్నది నయమానును సిరియా దేశపు రాజుయొద్దకు గాని, ఇశ్రాయేలు దేశపు రాజునొద్దకు గాని కుష్ఠరోగము తగ్గించుకొనుటకు వెళ్ళమనలేదు. ఈ ఇరువురి రాజులయొద్దకు వెళ్ళుట నయమాను తలంపు. తన ఆలోచన ప్రకారము వెళ్ళుటవలన ప్రయోజనము సమకూరలేదు. "నయమాను గుఱ్ఱములతోను రథములతోను వచ్చి ఎలీషా యింటి ద్వారము ముందర నిలిచియుండగా! ఎలీషా-నీవు యొర్దాను నదికి పోయి యేడుమారులు స్నానము చేయుము, నీ ఒళ్ళు మరల బాగై నీవు శుద్ధుడవగుదువని అతనితో చెప్పుటకు ఒక దూతను పంపెను. అందుకు నయమాను కోపము తెచ్చుకొని తిరిగి పోయి యిట్లనెను-అతడు నా యొద్దకు వచ్చి నిలిచి,

తన దేవుడైన యెహోవా నామమునుబట్టి తన చెయ్యి రోగముగా ఉన్న స్థలముమీద ఆడించి కుష్ఠురోగమును మాన్పునని నేననుకొంటిని. దమస్కు నదులైన అబానాయును ఫర్పరును ఇశ్రాయేలు దేశములోని నదులన్నిటికంటె శ్రేష్టమైనవి కావా? వాటిలో స్నానము చేసి శుద్ధి నొందలేనా అని అనుకొని రౌద్రుడై తిరిగి వెళ్ళిపోయెను.

"ఎందుకనగా నరుని కోపము దేవుని నీతిని నెరవేర్చదు" (యాకోబు 1:20).

అయితే అతని దాసులలో ఒకడు వచ్చి-నాయనా, ఆ ప్రవక్త యేదైన నొక గొప్ప కార్యము చేయుమని నియమించిన యెడల నీవు చేయకుందువా? అయితే స్నానము చేసి శుద్ధుడవుకమ్ము అను మాట దానికంటే మేలు కాదా అని చెప్పినప్పుడు అతడు పోయి దైవజనుడు (ఎలీషా) చెప్పినట్లు యోర్దాను నదిలో ఏడుమారులు మునగగా అతని దేహము పసిపిల్ల దేహమువలెనై అతడు శుద్ధుడాయెను (2 రాజు. 5:9-14).

"నరుల ఆలోచనలు వ్యర్థములని యెహోవాకు తెలిసియున్నది" (కీ. 94:11). "నరుని హృదయములో ఆలోచనలు అనేకములుగా పుట్టును యెహోవాయొక్క తీర్మానమే స్థిరము" (సామె. 19:21). నయమాను తన తలంపుల ప్రకారము శు ద్ధి నొందలేదు దేవుని చిత్తమునకు లోబడుటవలన స్వస్థత పొందెను. నయమానువలె నేడు కొందరు దేవుని తలంపుల ప్రకారము జీవించుటకు ఇష్టపడరు అన్ని సంఘములకంటె క్రీస్తు సంఘమే గొప్పదా, మేము వెళ్ళుచున్న సంఘములలో ఉంటే రక్షించబడమా అని వివేకమును కోల్పోయి మాట్లాడెదరు (అపొ.కా. 4:12, ఫిలి. 2:9-11, 1 కొరి. 3:11).

3. <u>**నేటి కాలపు క్రైస్తవుల తలంపులు**</u>:- డిశంబర్ నెల ప్రారంభమవుతుంది అంటే వారి హృదయములలో నూతన ఉత్సాహము ప్రారంభమవుతుంది. క్రిస్మస్ ప్రారంభ దినములలో అందరూ తమ తమ గృహములకు విద్యుత్ దీపములతో అలంకరణ, పెద్ద నక్షత్రమును (STAR) బొమ్మ ఇంటిపైన కట్టి, ఇంటిముందు సర్వే చెట్టును పాతిపెట్టి దానిని బుడగలతో, గ్రీటింగ్ కార్డులతో, రంగు కాగితములతో అలంకరించి పశువులపాకవంటి బొమ్మలు ఏర్పాటుచేసి

ఆనందింతురు. మేము క్రైస్తవులము అని లోకమునకు చాటి చెప్పుటకొరకు ఇవన్నియు చేతురు. క్రీస్తు జననము, పరిచర్య, ఆయన మరణ సమాధి పునరుత్థానము పరలోకమునకు ఆరోహణుడైన విషయములను గూర్చి బైబిలునందు అనేక వాక్యాధారములు కనబడుచున్నవి (రోమా 9:5, 1 తిమో. 1:15, 3:16, హెబ్రీ 13:8, ప్రక. 1:18).

క్రిస్మస్ ఎందుకు చేయకూడదు, చేస్తే తప్పేమిటని? కొందరు ప్రశ్నించెదరు. బైబిల్ గ్రంధమునందు ఆయన డిశంబర్ 25న జన్మించినట్లుగా ఎక్కడను లేదు. ఆయన కన్య గర్భమున బెత్లేహేములో జన్మిస్తాడని ప్రవచనములు గలవు (యెష. 7:14, 9:6, మీకా 5:2).

మరియ యోసేపులు క్రిస్మస్‌ను ఆచరించలేదు
12మంది శిష్యులు క్రిస్మస్‌ను ఆచరించలేదు
ఆదిమ క్రైస్తవులు క్రిస్మస్‌ను ఆచరించలేదు

ఇది మనుష్యులు కల్పించిన పండుగ కనుక దీనిని ఆచరించినచో దేవుని తలంపులను, దేవుని చిత్తము ధిక్కరించినవారమగుదుము నిత్యశిక్షకు పాత్రులమగుదుము (మత్త. 15:7-9, గల. 4:10). సహోదరులారా "లేఖనములయందు వ్రాసియున్న సంగతులను అతిక్రమించకూడదు" అని గ్రహించి మీ తలంపులను మార్చుకొని దేవుని తలంపుల ప్రకారము నడుచుకొనెదరని మిమ్మును వేడుకొనుచున్నాము. మీకందరికి వందనములు (1 కొరి. 4:6, ప్రక. 22:18-19, గల. 1:8-9) దేవుని కృప మీకు సదాకాలము తోడైయుండును గాక!

***

# ఓ జీవన నేస్తమా జాగ్రత్త!–133

కె. సంధ్యారాణి, B.A.
పి.టి.స్కూల్

కృపావాక్యము చదువరులకు నా హృదయపూర్వక వందనములు.

లేయా యాకోబునకు కనిన కుమార్తెయైన దీనా ఆ దేశపు కుమార్తెలను చూడ వెళ్లెను. ఆ దేశము నేలిన హివ్వీయుడైన హమోరు కుమారుడగు షెకెము ఆమెను చూచి ఆమెను పట్టుకొని ఆమెతో శయనించి ఆమెను అవమానపరచెను (ఆది 34:1,2).

ఇచ్చట మనం యౌవనస్థురాలైన దీనాని గమనించినప్పుడు ఈవిడ చేసిన పొరపాటు ఏమనగా ఒంటరిగా ఆమె ఆ దేశపు కుమార్తెలను చూచుటకు వెళ్లుట. తన తండ్రియైన యాకోబునో లేక తన అన్ననో వెంటబెట్టుకొని వెళ్లుంటే అంత నష్టం జరిగేది కాదు.

ఆ రోజుల్లోయైనా, ఈ రోజుల్లోయైనా స్త్రీ తన ప్రాణముకంటే కూడా తన మానమునకే విలువ ఇస్తుంది, ఇవ్వాలి కూడా. అయితే ఈ దీనా అజ్ఞానముగా, ఒంటరిగా వెళ్లుటవలన చెరపబడింది. అంత మాత్రమే కాదు గాని తన అన్నలు హంతకులుగా మారుటకు కారణమయ్యింది.

హమోరును అతని కుమారుడగు షెకెమును చెప్పిన మాట అతని ఊరిగవినిద్వారా వెళ్లువారందరు వినిరి. అప్పుడతని ఊరి గవినిద్వారా వెళ్లువారిలో ప్రతి పురుషుడు సున్నతి పొందెను. మూడవ దినమున వారు బాధపడుచుండగా యాకోబు కుమారులలో నిద్దరు, అనగా దీనా సహోదరులైన షిమ్యోనును లేవియు, తమ కత్తులు చేతపట్టుకొని యెవరికి తెలియకుండ ఆ ఊరిమీద పడి ప్రతి పురుషుని చంపిరి (ఆది 34:24,25).

ఇచట మనం ఒక విషయమును ఆలోచన చేస్తే అన్యజనులకు దేవుని బిడ్డలను ఇచ్చి వివాహము చేయరాదు అది అప్పుడైనా, ఎప్పుడైనా అందుకు దీనా సోదరులు హమోరును, షెకెమును వారి దేశములోని పురుషులందరిని సున్నతి చేయించుకొంటేనే గాని మా చెల్లిని మేమియ్యమని చెప్పిరి. ఇది చాలా మంచి విషయమే ఎందుకనగా జరిగిన నష్టాన్ని ఎవరూ భర్తీ చేయరు కానీ ఈ విధముగానైనా వివాహము జరిగించినట్లయితే తనకు న్యాయం జరిగినట్లు అవుతుంది. కానీ తన అన్నలు మనసులో కుట్ర పెట్టుకొని వారందరిని చంపుట జరిగింది.

యాకోబుగారు వయస్సులో పెద్దవాడు గనుక వీళ్లలాంటి తొందరపాటు నిర్ణయం అతడు తీసుకోలేదు. కనుక ప్రియులారా ఆడపిల్లలు ఎప్పుడూ కూడా ఒంటరిగా ప్రయాణాలు చేయుట లేక ఒంటరిగా స్నేహితులను కలువుటకు వెళ్లుట మంచిది కాదు ఎందుకనగా ఇలాంటి నష్టం జరిగినప్పుడు దానిని ఎవరూ తీర్చలేరు.

ప్రతి రోజు మనం న్యూస్‌పేపర్లలోను, టి.వి.లోను చూస్తూ వుంటాం దేశంలో ఎన్ని రేప్‌లు, హత్యలు జరుగుతున్నాయో మరి ముఖ్యముగా ఈ నవీనతరంలో ఇలాంటివి కోకొల్లలుగా పెరిగిపోయాయి. చాలా విచారకరమైన విషయమేమనగా దుష్టులు నెలల పిల్లల దగ్గర నుండి **60,70** సంవత్సరాల ముసలివారిని కూడా పాడుచేయుట.

అంటే ఎటువంటి సమాజములో మనము ఉన్నామో, ఈ లోకం ఎంతగా చెడిపోయిందో ఆలోచన చేయాలి. కనుక చిన్నవారికేమి, పెద్దవారికేమి ఆడవారికి సెక్యూరిటీ అనేటువంటిది లేకుండా పోయింది ఈ దినాల్లో.

మరి ప్రాముఖ్యముగా యౌవ్వనరాళ్లు తమ శీలమును జాగ్రత్తగా కాపాడుకోవాలి. ఈ లోక మలినం అంటకుండగా చూసుకోవాలి. నిత్యము దేవుని వాక్యము ధ్యానించి, ప్రార్థించుట ద్వారా తగుకాలమందు దేవుడు ఒక మంచి భర్తను నీకు ఇస్తాడని నీవు నమ్మాలి. అంతేకానీ వివాహానికి ముందు విచ్చలవిడిగా తిరిగిన జీవితాలు వివాహం తరువాత చాలా దారుణంగా వుంటాయని మరువకూడదు.

సాధారణముగా యౌవ్వనస్థులు అమ్మాయిలు మరియు అబ్బాయిలు కూడా ఎవరి మాటను లెక్కచేయరు. ఆఖరికి దేవుని మాటను కూడా లెక్కచేయరు కారణం వారి నెత్తిమీద సాతానుడు బలంగా పనిచేస్తూ వుంటాడు, అందుకే దేవుని వాక్యము అన్నా లెక్కవుండదు. తల్లిదండ్రులు చెప్పే మాటలన్నా వారి చెవికెక్కదు. అన్నీ మాకు తెలుసులే మేమేమి చిన్నపిల్లలము కాదు అని తిరిగి వారి తల్లిదండ్రులకు సమాధానము చెబుతారు. కనుక ప్రియులారా క్రైస్తవ బిడ్డలు అలాగున వుండకూడదు.

ఒక వేళ నీవు తల్లివైతే నీ బిడ్డలను ఎలాగున దేవుని కొరకు పెంచాలో నేర్చుకో దేవుని వాక్యమే సెలవిస్తుంది.

కుమారులు యెహోవా అనుగ్రహించు స్వాస్థ్యము గర్భఫలము ఆయన ఇచ్చు బహుమానమే (కీర్తన 127:3).

కనుక దేవుడు నీకిచ్చిన బహుమానమును నీవు దేవుని కొరకు పెంచగలిగినప్పుడే నీకు దీవెన అని గుర్తెరిగి ముందుకు సాగుదాం.

# మనము ఏసునందు రక్షణ ఎలాగు పొందగలము?

**మూలవాక్యము:**

నేనే ద్వారమును; నా ద్వారా ఎవడైన లోపల ప్రవేశించిన యెడల వాడు రక్షింపబడినవాడై, లోపలికి పోవుచు బయటికి వచ్చుచు మేత మేయుచునుండును (యోహా. 10:9) యేసు- నేనే మార్గమును, సత్యమును, జీవమునై యున్నాను; నాద్వారానే తప్ప ఎవడును తండ్రియొద్దకు రాడు (14:6).

**ముఖ్యఉద్దేశ్యము:**

మనము మన పాపములను ఒప్పుకొని ఎలాగు విడిచిపెట్టి దేవుని మహిమ పొందుట.

**ఉపోద్ఘాతము:**

1) రక్షణ అనగా ఏమిటో మనము ముందుగా గ్రహించి అర్థము చేసుకోవాలి.
2) పాపములను ఒప్పుకొనుటయందు శ్రద్ధ గలిగి వాటిని దూరపర్చుట.
3) యేసునందు తప్ప మరి ఎవరివలన రక్షణ దొరకదు. అపొ.కా. 4:12, ఫిలి. 2:9-11
4) యేసు మన పాపములకు ప్రాయశ్చిత్తమై యున్నాడు. 1 యోహా. 4:10, 2:2
5) క్రీస్తుయేసు పాపులను రక్షించుటకు లోకమునకు వచ్చెను. 1 తిమో. 1:15

**చర్చనీయాంశము:**

I. నీ పాపములను ఒప్పుకొనుటవలన

1) మన హృదయ పరిశీలన అవసరము. కీ. 139:22
2) దేవా విరిగి నలిగినవారిని నీవు అలక్ష్యము చేయవు. కీ. 51:17
3) పాపులు తమ చేతులు శుభ్రపరచుకొనుట అవసరము. యాకో. 4:8-10

II. మనము మన పాపములను శుద్ధిచేసుకొనలేము.

1) పాపములు పోగొట్టుకొను శక్తి ఏ మానవునికి లేదు. సామె. 20:9
2) మనలో పాపము లేదని చెప్పుటయే పాపము ఒప్పుకొనుటవలన పవిత్రులుగా మారుదుము. 1 యోహా. 1:8,9

III. యేసుయొక్క మరణ పునరుత్థానములపై నమ్మిక యుంచుము. అప్పుడు వాని పాపములకు ప్రాయశ్చిత్తము కలుగును.

1) మనుష్యులకు అసాధ్యమైనది దేవుడు చేయగలడు. లూకా 18:27

2) దేవుని కృపావరమైన క్రీస్తులో నిత్యజీవమునిచ్చును. రోమా 6:23

3) మనకు దేవునియందు గల విశ్వాసము మనలను రక్షించును. ఎఫె. 2:8,9

IV. నీ పాపములు క్షమించమని దేవునిని అడుగుము.

1) తప్పిపోయిన కుమారునికి కలిగిన మారుమనస్సు. లూకా 15:18

2) సుంకరికి కలిగిన తగ్గింపు. లూకా 18:3

3) ఆయన తన ప్రజలకు న్యాయకర్త. కీ. 40:4,5

V. క్రీస్తుప్రభువును నీ జీవితమునకు ప్రభువుగాను, రక్షకుడుగాను అంగీకరించుము.

1) ప్రభువు రక్షకుడుగా నియమింపబడెను. అపొ.కా. 2:36

2) రక్షణ కలుగునట్లు నీ నోటితో ఒప్పుకొనుము. రోమా 10:10

**ముగింపు:**

1) పాపము దాని సంబంధమైన జీవన విధానము సకలము నరకమునకు నడిపించును.

2) ప్రభువును రక్షకుడుగా ఒప్పుకొనుటయే నిత్యజీవమని ఏ మానవుడు ~~ఈ~~ నిబంధన నుండి తప్పించుకొనలేడు.

చెప్పండి ప్రోత్సహించండి పంపించండి

# ఉచిత బైబిల్ ట్రైనింగ్

## పురుషులకు, స్త్రీలకు అడ్మిషన్స్ జరుగుచున్నవి

→ 1 సం॥ **(D.Th.)** లేదా 2 సం॥ **(B.Th.)** తెలుగు మీడియం బైబిల్ ట్రైనింగ్ కొరకు
విద్యార్హతలు : పదవ తరగతి ఫెయిల్ లేక ఆ పైన

→ 1 సం॥ **(D.Th.)** లేదా 3 సం॥ **(B.B.S. or B.D.)** ఇంగ్లీషు మీడియం బైబిల్ ట్రైనింగ్ కొరకు
విద్యార్హతలు : ఇంటర్ ఫెయిల్ లేక ఆ పైన
**(గ్రీకు, ఇంగ్లీషు నేర్పుట మా ప్రత్యేకము)**

**చేతివృత్తులు** : 1) టైపు 2) టైలరింగ్ 3) కంప్యూటర్ 4) టి.వి. & సెల్‌ఫోన్ నేర్పబడును.

→ **నెలకు 5 రోజుల బైబిల్ ట్రైనింగ్**
వయస్సుతో సంబంధం లేదు, సంఘబేధం లేదు, అన్ని మతశాఖలవారికి మా ఆహ్వానం
పెండ్లి అయినవారు, సంఘకాపరులు లేక సువార్తికులకు మాత్రమే
విద్యార్హతలు : పదవ తరగతి లేక ఆ పైన

**ఒరిజనల్ టి.సి. లేదా మార్క్‌లిస్ట్‌గాని తప్పనిసరిగా తీసుకొనిరావలెను**

## అందరికి నెలసరి స్టైఫండ్ రూ.600

**అందరికి ఉచిత భోజనము, వసతి ఏర్పాటుచేయుబడును**

స్తుతి ఫలితము


ఆసక్తి గలవారు ఈ క్రింది చిరునామాను సంప్రదించండి
డైరెక్టర్, పి.టి.స్కూలు, తూరంగి, కాకినాడ-16
ఫోన్: 0884-2342125, సెల్: 9849031095
email: **kedarisetti_2000@yahoo.com**
website: www.preacherstrainingschool.com